నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | డిసెంబర్ 05, 2024 | www.navatelangana.com

వన్య ప్రాణుల సంరక్షణపై ..
విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

పర్యావరణ పరిరక్షణ, వన్య ప్రాణుల సంరక్షణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ప్రజా విజ యోత్సవాలలో భాగంగా బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పట్టణం మయూరి ఎకోపార్క్ లో వనదర్శిని కార్యక్రమం, స్నేక్ షో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పర్యా వరణ పరిరక్షణ , వన్య.ప్రాణుల సంరక్షణ విషయాల పట్ల విద్యార్థులు అవగా హన కలిగి ఉండడం అభినందించారు. జిల్లాలో పర్యాటక ప్రదేశాలు సంద ర్శించి విజ్ఞానం పెంపొందించు కోవాలని, జిల్లాలో పాఠశాలల్లో యువ టూరి జం క్లబ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీ.ఆర్. ఆర్.డిగ్రీ, పీ.జీ. కళాశాల జడ్చర్ల వృక్ష శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సదా శివయ్య స్నేక్ షో నిర్వహించారు. ముఖ్యంగా పాములు ఎన్ని రకాలు, విష సర్పాలు,విష రహిత సర్పాలు, వాటి ఆహారం, పాము కాటు వేస్తే లక్షణాలు, పాములు తో పర్యా వరణ సమతుల్యత వంటి అంశాల పై అవగాహన కలిగించి పాములతో లైవ్ షో నిర్వహించి అవగాహన కలిగించారు. విద్యార్థులు స్నేక్ షో చాలా ఆసక్తిగా గమనించి పాములు పట్ల చాలా విషయాలు,సందేహాలు నివృత్తి చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఎఫ్. ఓసత్యనారాయణ, డీ.పీ.ఆర్. ఓ శ్రీని వాస్, ఫ్లయింగ్ స్క్వాడ్ అటవీ అధికారి రాం మోహన్,రెడ్ క్రాస్ చైర్మన్ నట రాజ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇస్రాలు పాల్గొన్నారు. ఎను గొండ, అప్పన పల్లి, బోయ పల్లి,రెడ్ క్రాస్ సన్నిధి విద్యార్థులు వన దర్శిని కి విచ్చేశారు. అతిథులు పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన,వక్తృత్వం,డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన వారికి మెమెంటోలు అందజేశారు.

7న ఆటోల బంద్‌ను జయప్రదం చేయండి

- ఆటో జేఏసీ నాయకులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికుల డిమాండ్లు నెర వేర్చాలని డిసెంబర్ 7న నిర్వహించనున్న ఆటోల బంద్‌ను జయప్రదం చేయా లని ఆటో యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం రైల్వే స్టేషన్ చౌరస్తాలో ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పోస్టర్‌లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్ల కురుమూర్తి , రాష్ట్ర నాయ కులు వెంకటేష్ ,పీఆర్ టీ యూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వలన నష్టపోయిన ఆటో డ్రైవర్ల ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆటో క్యాబ్ డ్రైవర్లకు ప్రతి సంవత్సరానికి రూ.15000 ఇవ్వాలని, ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పా టు చేయాలని, ఓలా, ఉబర్, రాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్ నిషేధించాలని అన్నారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని అ న్నారు. యాక్సిడెంట్ బీమాను రూ. 10 లక్షలకు పెంచాలని, సాధారణ మర ణాలకు వర్తింపజేయాలని, 50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వాహనాలు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఫైనా న్సల దోపిడీని అరికట్టాలని, రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు ఆటో క్యాబ్‌లకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ 7న సంపూర్ణంగా ఆటోల బంద్‌కు ప్రజ లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఏ రాజు, నగేష్, నరసిం హులు, శ్రీను ,భక్తరాజు, ఆంజనేయులు రెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి


- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్లలోని పలు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారి జగదీష్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల మున్సి పల్ పట్టణం 5వ వార్డు పరిధిలో గల నాగసాల, బాదేపల్లి(నిమ్మ బావి గడ్డ)ఏరియాలలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాలయాపన చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీరోడ్లు డ్యామేజ్, గుంతలు పడడంతో ప్రజ ల రాకపోకలకు రాత్రి వేళల్లో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. స్తంభాలు ఉన్న వీధిలైట్లు వెలగక రాత్రి వేళల్లో పాములు, తేళ్లతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. 5వ వార్డు ఎరుకలి కాలనీలో మోరి సమస్యతో చాలా సంవత్సరాలుగా అధికారులకు విన్నవించిన సమస్య పరిష్కా రం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డు పరిధిలోగల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. లేనియెడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వార్డు ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని డిమాండ్ చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ అధికారి జగదీష్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఏడబ్ల్యూయూ, ఏఐఏడబ్లూఏ, ఏఐకేఎస్, సీఐటీయూ ప్రజా సంఘాల నాయకులు జయరాం, శ్రీశైలం, సంధ్యారాణి, బందిగమ్మ, శ్యాం సుందర్, గగరిన్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - హన్వాడ

తెలంగాణ యూటీఎఫ్ మండల కమిటీని యూటీఎఫ్ భవన్ అంబేద్కం నగర్‌లో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకులుగా యూటీఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి కిష్టయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఉమాదేవి హాజం య్యారు.అధ్యక్షులుగా కె కిష్ట్యానాయక్ కొత్తపేట,ప్రధాన కార్యదర్శిగా కె కృష్ణయ్య పీఎస్ నాగినోనిపల్లి , సహ అధ్యక్షులుగా జే. రాజేశ్వరి పీస్ టంకర, కరుణా కరగౌడ్ కోశాధికారిగా వెంకటరమణ పీర్లిప్పాగుట్ట తండా , కార్య దర్శు లుగా కవిత పీఎస్ లింగన్న పల్లి రవి శేఖర్, అబ్దుల్ రావూఫ్ , సలహా దారులు గా సంపత్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిష్ట్యానాయక్ , ప్రధాన కార్యదర్శి కృష్ణయ్యలు మాట్లా డుతూ ఉపాధ్యాయలా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బలరాంనాయక్ , శివశంకర్ తదితరులు పాల్గొన్నారు .

'కార్పొరేట్ విద్యారంగాన్ని కట్టడి చేయాలి'

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న కార్పొరేట్ విద్యారంగాన్ని కట్టడి చేయాలని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ రాఘవాచారి బుధ వారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ కారులు రాష్ట్ర ఏర్పడిన వెంటనే శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ విద్యా సంస్థలను రాష్ట్రం వెలుపలికి పంపించాలని డిమాండ్ చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం కూడా ఈ విద్యాసంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు ..ఈ ప్రభుత్వం అయినా తక్షణమే కార్పొరేట్ విద్యాసంస్థలను రాష్ట్రంలో తొలగించాలని డిమాండ్ చేశారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన




నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాలలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్‌రెడ్డి వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. బుధ వారం మండలంలోని గంగాధర్ పల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. నందారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. నేరెళ్ల పల్లి గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. గౌతాపూర్ గ్రామంలో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. పెద్ద రేవెల్లి గ్రామంలో రూ.80 లక్షల విలువ చేసే సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చిన్న రేవెల్లి ఏదుగుట్టల తండాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వెంట మండల ప్రజా ప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు.

'క్యాన్సర్లు' సైలెంట్ కిల్లర్

- జీవన ప్రమాణంలో వస్తున్న మార్పులు
- పంటలకు, కూరగాయలకు అతిగా పురుగు మందులు వాడడం ప్రమాదకరం
- రోగాల బారిన పడి ఆసుపత్రుల్లో చేరుతున్న వైనం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మనం తినే ఆహార పదార్థాలు కూరగాయలు తాజా ఆకుకూరలు, ధాన్యాలు,పండ్లకు వస్తున్న (తెగుళ్ల) చీడపీడల నివారణలో వాడె రసాయనాల ఆనవాళ్ల ఉండడం ఎలాంటి జాగ్రత్తలు లేకుండా వాటినే ఆహాగారం తీసుకోవడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాకి గురవుతున్నారు. పంటలకు వచ్చే అనేక రకాల తెగుళ్ళకు వాటికి వాడే రసాయన మందుల అధిక మోతాదు వాడకం వలన చీడపీడల నివారణ చర్యలతో పంటలు, ఆకుకూరలు, కూరగాయల పండి స్తుండటంతో అవి విషతుల్యంగా మారుతున్నాయి. గడ్డి నివారణ మొదలు కొని తెగుళ్ల కోసం వాడే రసాయనిక మం దుల పిచికారి వల్ల ఆహార ధాన్యాలు మనిషి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. శాస్త్రీయ అవగహనతో రసయాన మందుల వాడటంతో పాటు నివారణ చర్యలపై ప్రజలకు చైతన్య కల్గించాల్సిన అవసరం ఉందని జన విజ్ఞాన నాయకులు వివిధ ప్రజా సంఘాల వారు కోరుతున్నారు. తెగుళ్ల నివారణకు విచ్చలవిడిగా పురుగు మందులను వాడే విధానంపై రైతులకి ఎలాంటి అవగాహన వాటి పైశిక్షణ కార్యక్రమాలు కూడా లేవు, ప్రమాదాలపై ఏలాంటి సూచనలు చర్యలులేవు. ప్రజల్లో నిరక్షరాస్యత, అవగాహన లోపం, కార్పొరేట్ కంపెనీల ప్రాపగండ ప్రభావంవలన విచక్షణ రహితంగా కూరగాయలపై ఆకుకూరలపై, పంటలపై అధికంగా పురుగు మందులు వాడడం వలన ఆహార ధాన్యాలు పండ్లు కూరగయలు ఆకుకూరగాయలు చివరి పశువులు తినే గడ్డిపై సైతం విష ప్రభావం పడుతోంది. పిచికారి చేసిన గడ్డి తిన్న పశువులు సైతం రోగాల బారిన పడి మృత్యువాత పడుతున్నాయి. క్రిమి సంహారక మందుల ఆనవాళ్ళు ఉండం చేత ప్రజారోగ్యం దెబ్బతిని పెను ముప్పుగా మారే పరిస్థితులు దాపురిస్తున్నయి. ప్రజా రోగ్యంపై ప్రభుత్వాలు రాజకీయ నాయకులు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టక పోతే జరిగే అనర్థాలు అంచనాకు మించి ఉంటాయి. పురుగుమందులు అధికంగా వాడడం ద్వారా వచ్చే అనారోగ్య కారణాల్లో క్యాన్సర్ ప్రధానమైనది. ఇందులో గ్లైఫోసేట్‌ను తరచుగా ఉపయోగించడం వల్ల అన్ని క్యాన్సర్‌లు, పెద్దప్రేగు క్యాన్సర్, ప్యాంక్రియాటిక్ క్యా న్సర్ వచ్చే ప్రమాదాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని కొత్త అధ్యాయనాలు చెబుతున్నాయి. .అదేవిధంగా, అన్ని క్యాన్సర్లు, పెద్దప్రేగు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఇమాజెథాపైర్ వాడకంతో ముడిపడి ఉన్నాయి. క్యాన్సర్లు సైలెంట్ కిల్లర్లుగా మారి మానవ శరీరంలో ఒకటి, రెండు, మూడు దశలు దాటిన మనిషి ఆరోగ్యకరంగానే కనిపి ంచడం ఎలాంటి అనారోగ్య లక్షణాలు, దుష్ప్రభావాలు లేకపోవడం వలన ప్రమాదాన్ని గుర్తించలేకపోవడం, పెను ముప్పుగా పరిగణిస్తోంది. నేడు ఆహార నియమాల్లో జీవనశైలీలో ఎన్నో మార్పులు సంతరించుకున్నాయి. ఈ ప్రస్తుత తరుణంలో క్యాన్సర్ల బారిన పడి ఉజ్వలమైన భవి ష్యత్తును అందమైన జీవితాన్ని కోల్పో తున్న వారు ఉమ్మడి జిల్లాలో వేలాది మంది ఉన్నారు. లక్ష లకు లక్షలు డబ్బులు ఆ జబ్బులకు ఖర్చు పెట్టలేక రోగాన్ని నయం చేసుకోలేక మరణిస్తున్న వారి సంఖ్య ప్రతి ఏటా పెరిగి పోతోంది. టార్గెట్ తెరఫీలు, రేడియేషన్ తెరఫీ కీమో థెరపీ లతో శరీరం కృషించి పోతూ తీవ్ర శారీరక దుష్పరి ణామాల చేత యాతనకు గురవుతున్నారు. రోగుల బాధలు వర్ణనాతీతం. క్యాన్సర్ రోగం తీవ్రమైన దుర్భర పరిస్థితులతో ప్రాణాలు వదులు తున్నారు. ప్రజలకు వచ్చే క్యాన్సర్ జబ్బు లకు అయ్యే పూర్తి ఖర్చులు ప్రభుత్వం భరించి మెరుగైన వైద్యం అందించాలి. అవసరమైతే ప్రజలందరికీ హెల్త్ ఇన్సూరెన్స్‌ల ను ప్రోత్సహించాలి. క్యాన్సర్ ఆస్పత్రిలో రోగుల సంఖ్య నానాటికి పెరిగిపోతుంది. దీనికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన

కార్యక్రమాలు పెంచాల్సిన అవసరం ఉంది. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత రోగ నిర్ధారణ చర్యలను చేపట్టాలి. ప్రజల్లో సరియైన అవగాహన లేక రోగాన్ని గుర్తించే వరకే ప్రమాదం చేయి దాటిపోయి క్యాన్సర్ బారిన పడుతున్న పరిస్థితి నెలకొంది.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రతి జిల్లా ఆసుపత్రులో చేయాలి..



30ఏళ్లు నిండిన వారికీ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రతి జిల్లా ఆసుపత్రులో చేయాలి. 2023లో, భారతదేశంలో 1,496,972 క్యాన్సర్ కేసులు ఉన్నట్లు అంచనా వేయబడింది. ఇది 2022 నుంచి 1,461,427 కేసులు నమోదైంది. భారతదేశంలో క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంటుందని అంచనా వేయ బడింది, ప్రతి సంవత్సరం 800,000 కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నట్లు నిర్ధారణలున్నాయి. పార్టీలు రాజకీయ లబ్ధి కోసమే కాకుండా, నాయకులు వారి స్వప్రయోజనాలే కాక ప్రజల హితం, సంక్షేమం, ప్రజారోగ్యంపై ఆలోచించాలి .

- ఏటూరు రామకృష్ణ, జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి, నాగర్‌కర్నూల్ జిల్లా .

క్యాన్సర్ నివారణకు ఆర్గనిక్ ఎరువులు వాడాలి..



వాతావరణంలో అనేక మార్పులు వచ్చాయి. పంట పొ లాల్లో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా చనిపోయి పంట దిగుబడి తగ్గిపోతోంది. దీంతో రైతులు రసాయనిక ఎరువులను పిచికారి చేసి పంటలు రక్షించే యత్నం చేస్తు న్నారు. ముఖ్యంగా ఎండలు, చలి, వర్షాలు అకాలంగా కారుస్తున్నాయి. దీంతో పంటలపై తీవ్ర ప్రబావం పడుతోంది. అందుకే రైతులు పేడ, చెత్త, బూడిద, వంటి ఆర్గానిక్ ఎరువులు వాడాలి. దీంతో 90 శాతం క్యాన్సర్ నివారణ జరు గుతోంది. ముఖ్యంగా ప్రజలు శాస్త్రీయ ఆవగహన పెం చుకోవాలి.అప్పుడే క్యాన్సర్ నుంచి మనం బయట పడుతాం.

- దాక్టర్ నూర్జాహాన్, ప్రగతి ఆసుపత్రి నాగర్‌కర్నూల్.

లెప్రసీ, పోలియో సర్వే డబ్బులను చెల్లించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

ఆశా వర్కర్లకు చెల్లించవలసిన లెప్రసీ, పోలియో సర్వే డబ్బులను తక్షణమే విడుదల చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి పాల్గొని మాట్లాడుతూ 2023, 2024లో చేసిన లెప్రసీ సర్వే డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వకుండా ప్రభుత్వం డిసెంబర్ 2 నుంచి మళ్లీ లేప్రసి సర్వే చేయాలని ప్రభుత్వం ఆశవర్కర్లపై ఒత్తిడీని ఖండిస్తూ పెండింగ్లో ఉన్న డబ్బులను చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని డిమాండ్ చేశారు. 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న డబ్బులను ఆశా వర్కర్లకు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ కమిషనర్ కార్యాలయంలో సంబంధిత అధికారులను కలిసినప్పుడు లెప్రసి రెండు సంవత్సరాల డబ్బులు రిలీజ్ చేసి చాలా కాలమైందని , సర్వేకు ముందే ఈ బడ్జె ట్‌ను రిలీజ్ చేశామని చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ఇదే విషయమై జిల్లా అధికారులకు చెప్తే మాకు ఎలాంటి డబ్బులు రాలేదని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రిలీజ్ కాలేదని ప్రొసిడింగ్ మాత్రమే అందజేశారని, డబ్బులు మాత్రం రాలేదని పేర్కొంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిషనర్ జిల్లా అధికారుల మధ్య ఆశా వర్కర్లకు తీవ్ర నష్టం జరుగుతుందని , ఇలాంటి పద్ధతులు మార్చుకోవాలని పెండింగ్లో ఉన్న డబ్బులను వెంటనే అకౌంట్లో వేయాలని, అప్పటివరకు ఎలాంటి సర్వేలు చేయించవద్దని జిల్లా అధికారులను కోరారు. ఆశాలకు వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేయాలని,ఫిక్స్ వేతనం రూ. 18000 చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని, పై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల సమస్యలపై ప్రభు త్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష పోరాటాల్లోకి, సమ్మెలో కూడా వెళ్లడానికి సిద్ధం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కార్యదర్శి రాజ్ కుమార్, ఆశా యూనియన్ జిల్లా నాయకులు యాదమ్మ, పద్మ, సావిత్రి, హైమావతి, రాజేశ్వరి, నరసమ్మ,శివలీల, చంద్రకళ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ - హన్వాడ

స్థానిక ఎన్నికలు రోస్టర్ పద్ధతిలో నిర్వహించాలని బుద్ధఆరామా నిర్మాణా కమిటీ జిల్లా అధ్యక్షులు పతేపురం బాలకిష్టయ్య , దళిత సంఘం నాయకులు మహబూబ్‌నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఉమ్మడి రాష్టం లొ స్థానిక సంస్థల ఎన్నికలు రోస్టర్ విధానంలో జరిగేవి అని, ప్రతి ఐదేళ్లకు ఓ సారి నిర్వహించే ఎన్నికలు అన్ని సామజిక వర్గాలైన ఎస్సీ జాతులకు సర్పంచులుగా ఎన్నుకొని చట్టం ఉన్నందున ప్రతి వర్గం నకు అవకాశం ఉండేదన్నారు. మండ లం ఏర్పడి నప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంపీపీ , జెడ్పీటీసీ రిజర్వేషన్ ఎస్సీలకు రాలేదని అన్నారు. వెంటనే రిజర్వేషన్ రొటేషన్ విధానంలో నిర్వహించాలని పేర్కొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా అవేజ్ అహ్మద్



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

గత నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా కేంద్రానికి చెందిన అవేజ్ అహ్మద్ గెలుపొందినట్లు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్బర్ తెలిపారు. బుధవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో 6 గురు పోటీ పడ్డారు వీరిలో అవేజ్ అహ్మద్ కు అత్యధికంగా 9621 ఓట్లు వచ్చినట్లు ,ఇతని ప్రత్యర్థి మహేష్ యాదవ్ కు 6083 ఓట్లు తెలిపారు.దీంతో అవేజ్ అహ్మద్ 3538 ఓట్ల తేడా తో గెలుపొందిన వారు వెల్లడించారు.

ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజాప్రభుత్వం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిలి స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన 100 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిన్నటికి సరిగ్గా సంవత్సరం కాలం పూర్తి చేసుకుందని, ఈ సంవత్సర కాలంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందిస్తు న్నామని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా ఆపకుండా ప్రజలకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీ.మహేందర్, కౌన్సిలర్లు ఖాజా పాషా, తిరుమల వెంకటేష్, రాషెద్, మోసిన్, జాజి మొగ్గ నర్సింహులు, లత శ్రీ లక్ష్మణ్ నాయక్, మునీర్, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నవనీత, వెంకటయ్య , బొట్టు శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ, ఫయాజ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఇమ్రాన్, ఎన్‌ఎస్‌యూఐ నవాజ్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ఎదుగుదలను ఆపలేరు..

మహబూబ్ నగర్ ఎదుగుదలను ఇక ఎవరూ ఆపలేరని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లోని అల్ మదినా బీఎడ్ కళాశాల (మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ) ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ ఒక విద్యాసంస్థను నెలకొల్పి గత 40 సంవత్సరాలుగా విద్యకు చేస్తున్న సేవలు అమోఘం అని ఈ సందర్భంగా మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ వారిని ఆయన అభినందించారు. ఎంతోమంది జీవితాలను నిలబెట్టిన ఈ ఆల్ మదినా బిఎడ్ కళాశాల నాలుగు కాలాలపాటు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. బాలికలు, మహిళలు బయటికి వచ్చి చదువుకొన్నప్పుడే సమాజం బాగుపడుతుందని, సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర చాలా గొప్పదని స్పష్టం చేశారు. ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచంలో కేవలం ప్రభుత్వ ఉద్యోగం మాత్రమే ముఖ్యం కాదని, మన కు ప్రైవేటు రంగంలో కూడా అనేక అవకాశాలు అధికంగా ఉన్నాయని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ సజ్జద్ అహ్మద్, జన రల్ సెక్రెటరీ మహ్మద్ ఇమ్తియాజ్, అహ్మద్ కాస్మిక్, ప్రిన్సిపాల్ షబ్బీర్ బాషా ఉర్, జిల్లా మైనారిటీ సెల్ నాయకులు ఫయాజ్ పాల్గొన్నారు.

ఘంటసాల వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

జడ్చర్ల : ఘంటసాల లలిత కళాతోరణం ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు 98వ జయంతి పురస్కరించుకొని తెలంగాణా ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, స్థానిక కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డిలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఘంటసాల మధుర గీతాలను స్థానిక కళాకారులు ఆలపించారు. ఘంటసాల గారి పాటలు మరువలేనివని ఈ కార్యక్రమం నిర్వహించిన కళా కారులకు మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.స్థానిక సంగీత కళాకారులను ఘనంగా సన్మానించారు. ఘంటసాల లలిత కళాతోరణం సభ్యులు దారా రాముకుమార్, దత్తు కుమార్, నాగిరెడ్డి ,గోపాలరావు ,పుదత్తు కృష్ణమోహన్, సంగీత మాస్టారు నరసింహగౌడ్ ,చలపతి ,రాధాకృష్ణ బాలస్వామి, బాలరాజు, మనోహర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

గుర్తుతెలియని శవం లభ్యం



బాలానగర్ : మండలంలోని ఉడిత్యాల గ్రామ శివారులో గల సోమోనోని కుంట చెరువులో 50ఏళ్ల వృద్ధుడు పడి మృతి చెందినట్లు బాలానగర్ ఎస్ఐ తిరుపాల్లి శవాన్ని జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. ఎవరికైనా తెలిసిన అనుమానం ఉంటే బాలానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | డిసెంబర్ 5, 2024 | www.navatelangana.com

పెద్దపల్లికి తరలిన గ్రూప్-4 అభ్యర్థులు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

గ్రూప్-4 ఉద్యోగాలకు ఎంపికైన వనపర్తి జిల్లా అభ్యర్థులు బుధవారం పెద్దపల్లి జిల్లాకు తరలివెళ్లారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి 179 మంది అభ్యర్థులు నాలుగు ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. బస్సులను డీఆర్డీఓ ఉమాదేవి, ఏవో భాను ప్రకాష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో వీరు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పరికరాల పరిశీలన



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వికలాంగులకు పంపిణీ చేయనున్న వివిధ రకాల పరికరాలను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమం డీడబ్ల్యూఓ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో రీజినల్ మార్కెటింగ్ మేనేజర్ ఎంఎల్ ఐఎంసీఓ వారి సహకారంతో బ్యాటరీ సైకిల్ , వీల్ చైర్, చేతి కర్రలు, చెవిటి, బ్లైండ్ వారికి, వాకింగ్ స్టిక్, మొదలైన పరికరాల గుర్తింపు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అరుంధతి, జిల్లా వికలాంగుల నాయకులు భానుకుమార్, మీసాల మోహన్, ప్రభాకర్ శెట్టి, శ్రీశైలం, బోండాల గోపీనాథ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్ల లోపు చిన్నారులందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

- జిల్లా వ్యాధి నిరోధకాల అధికారి పరిమళ



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ పరిమళ

నవతెలంగాణ-పెబ్బేరు

అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి ఐదు సంత్సరాలలోపు వారందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా వ్యాధి నిరోధకాల అధికారి డాక్టర్ పరిమళ అన్నారు. బుధవారం ఆమె పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కంచిరావుపల్లి, రంగాపురం, పెబ్బేరు ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మండల వైద్యాధికారి శ్రీహరినాథ్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంత్సరాల పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రతి బుధవారం ఔట్ రీచ్ గ్రామంలో ప్రతి శనివారం వ్యాధి నిరోధక టీకాలు కేంద్రం ఏర్పాటుచేసి పిల్లలందరికీ టీకాలు వేయాలన్నారు. అలాగే హైరిస్క్ ప్రాంతాల్లో ఉన్న పిల్లలను గుర్తించి వారికి కూడా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హరినాథ్ రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి చంద్రయ్య, పీహెచ్ఎన్ లీలమ్మ , హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశలను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు
- కలెక్టర్ కార్యాలయం ముందు ఆశల ధర్నా





నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఆశలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులు భాగంగా వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మర్రికుంట నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండ్ల రాజు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా కార్యదర్శి కే.సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఆశ వర్కర్లు సమ్మెలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు సమ్మె దగ్గరికి వచ్చి మా ప్రభుత్వం వచ్చిందంటే మీకు పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చిన నాయకులు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న కూడా ఇంత వరకు ఇచ్చిన హామీని నెర వేర్చలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న లెప్రసి, టీబీ పరీక్షల పెండింగ్ డబ్బులను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ఆశల హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆశలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ప్రకటించాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇన్సూరెన్స్ సౌకర్యం చెల్లించే విధంగా చర్యలను చేపట్టాలని ఆశల యొక్క మట్టి ఖర్చులకు రూ.50 వేలు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ప్రకటించా లని, పారితోషకం సగం పెన్షన్ రూపంలో అందివ్వాలని , ఆదివారం, పండుగ దినాలలో సెలవులు ప్రకటించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉద్యోగాలు చేసిన ఆశ వర్కర్లకు నేటికీ వేతనాలు ఇవ్వకపోవడం సరైన విధానం కాదని వెంటనే వాటిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పారితోషకాల గైడెన్స్‌కి ఏఎంసి టార్గెట్ పెట్టే విధానాన్ని రద్దు చేయాలని పనిభారాన్ని తగ్గించాలని, పారితోషకం లేని పనులను చేయించకూడదని, వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నంది మల్ల రాములు, యూనియన్ ఉపాధ్యక్షురాలు గిరిజ, నాయకురాలు ఇందిరా, జ్యోతి, లత, సత్తెమ్మ, సుజాత, మంజుల జిలేఖ, శ్యామల, అరుణ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌వైజర్లు తిన్నాకే విద్యార్థులకు వడ్డించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్‌వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు బుధవారం ఆయన రేవల్లి మండల కేజీబీవీ పాఠశాలతో పాటు తల్పునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేజీబీవీలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసి రిజిస్టర్లు పరిశీలించారు. స్టాక్ వచ్చినప్పుడు రిజిస్టర్‌లో ఎంట్రీ చేయాలని, విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ దించుకోవాలని, వంట సామాగ్రికి సంబంధించిన వస్తువులను ఎక్స్పైరీ డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్‌వైజర్లు మధ్యాహ్న భోజనం తిన్నాక రుచికరంగా లేక పోవడంతో తిరిగి మళ్లీ వండించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. తల్పునూర జెడ్పీ పాఠశాలలో తలుపులు, కిటికీలు, గేటు ఏర్పాటు, మరుగు దొడ్ల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో రైతులు తెచ్చిన ధాన్యంకు నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రైతులు పిపిసికి దాన్యం తెచ్చిన తర్వాత రిజిస్ట ర్‌లలో ఎంట్రీ చేయాలని, తూకం వేసిన తర్వాత తప్పకుండా ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆయన సూచించారు. మండలంలోని ప్రతి సెంటర్లో ఇదేవిధంగా అన్ని రిజిస్టర్లు మెయింటైన్ చేయడంతో పాటు తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లను కూడా అందుబాటులో ఉంచాలని ఏపీఎంకు సూచించారు. కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో యాదయ్య, డీపీఆర్ఓ సీతారాం, రేవల్లి తాసిల్దార్‌లక్ష్మీ దేవి, ఎంపీడీవో నరసింహారెడ్డి ఉన్నారు.

డెటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ-వనపర్తి రూరల్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి డెటా ఎంట్రీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర కుటుంబ సర్వే డెటా ఎంట్రీ ప్రక్రియపై ఎంపీడీవోలు, తాసిల్దారులు , మున్సిపల్ కమిషనర్లు, ఇతర సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా నాణ్యతగా చేయాలని ఆయన సూచించారు. ప్రతిరోజు డేటా ఎంట్రీ టార్గెట్ ను పూర్తి చేయాలని ఫారమ్స్‌ను చాలా జాగ్రత్తగా భద్రపరచాలని ఆయన అన్నారు. మున్సిపాలిటీల్లో కూడా డేటా ఎంట్రీ ప్రక్రియలు ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని అయన సూచించారు. జిల్లాలో ఇంకా ఏమైనా ఎన్యుమరెషన్ బ్లాక్‌ల్లో ఇండ్లు సర్వే కాకుండా మిగిలి పోయి ఉంటే వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేల్లో ప్రతి ఒక్క ఇల్లు కవర్ కావాలని ఏ ఒక ఇల్లు కూడా సర్వే కాకుండా మిగిలి పోకూడదని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య సీపీఓ భూపాల్ రెడ్డి, ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణభారతి ఒకేషనల్ కళాశాలను సీజ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆంజనేయులు

నవతెలంగాణ-పెబ్బేరు

ఇంటర్ బోర్డు అనుమతి లేకుండా కొనసాగుతున్న పెబ్బేరు మండల కేంద్రంలోని స్వర్ణభారతి ఒకేషనల్ జూనియర్ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండలం కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కళాశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం స్వర్ణభారతి ఒకేషనల్ జూనియర్ కళాశాలకు ఇంటర్మీడియట్ బోర్డు అఫ్లియేషియన్ అనుమతి ఇవ్వలేదన్నారు. కళాశాల యాజమాన్యం ఇంటర్ బోర్డు నిబంధనలు తుంగలో తొక్కి అడ్మిషన్లు తీసుకున్నారన్నారు. దీంతో అటు అడ్మిషన్ సమయం, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజు సమయం ముగిసిందన్నారు. దీంతో కళాశాలలో చేరిన 22మంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించి గుర్తింపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలను తక్షణమే సీజ్ చేసి, విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కళాశాల యాజమాన్యంపై కేసులు నమోదు చేయడంతో పాటు కళాశాలలో చేరిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెబ్బేరు



టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెబ్బేరు మండల వనరుల కేంద్రంలో బుధవారం టీఎస్ యూటీఎఫ్ మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రసాద్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు స్థానిక పాఠశాల కమిటీలు కమ్యూనిటీ సంఘాలను భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో విద్యాధికారులు శాస్త్రీయ విధానాన్ని పాటిం చాలని కోరారు. రాష్ట్ర ప్రభు త్వం పరోక్షంగా నూతన విద్యా విధానం అమలు చేయాలని చూస్తుందని రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆ నిర్ణయాన్ని పునసమీక్షించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను తక్షణం ప్రకటించాలని, పీఆర్సీ రిపోర్టును ప్రకటించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్న భోజన విధుల నుంచి ప్రధానోపాధ్యాయులను మినహాయించి ప్రత్యేక వ్యవస్థ ద్వారా పర్యవేక్షించాలని కోరారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా బీసన్న, గౌరవ సలహాదారులుగా చంద్రయ్య , స్వామినాథ, అధ్యక్షుడిగా వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా బి.నరసింహా, ఉపాధ్యక్షులుగా ఎల్లస్వామి కమలమ్మ ,కోశాధికారిగా బుసిరెడ్డి, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు,శ్వేత, సమీ, నాగశేషు, గోపాల్ నాయక్, కురుమయ్య, గంగాధర్, వెంకటేశ్వర్లు, కమలమ్మ, కౌసల్య, రమేష్,బీచుపల్లి, రాజేష్‌బాబు ,అనురాధ,సాయి రేణు, ఆంజనేయులు, శేఖర్, కీర్తి, ఖాయిం తదితరులతో పాటు గుమ్మడం, పెబ్బేరు రాంగాపూర్ కాంప్లెక్స్ అధ్యక్షులుగా శ్రీనివాసులు, మహ్మద్ సమీ, బుసిరెడ్డి అకడ మిక్ కన్వీనర్‌గా వెంకటేశ్వర్లు, క్రీడా కన్వీనర్ గా శేకర్, మహిళా కన్వీనర్ గా కౌసల్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా నాగశేషు, కల్చరల్ కన్వీనర్‌గా గోపాల్ నాయక్ లను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షురాలు కే.జ్యోతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి.శ్రీనివాస్ గౌడ్ , తిమ్మప్ప సీనియర్ నాయకులు చంద్రయ్య చెన్న కేశవులు తదితరులు పాల్గొన్నారు.

'గ్రూప్ -4 నియామకాలు కేసీఆర్ ఘనతే'

నవతెలంగాణ- వనపర్తి రూరల్



గ్రూప్-4 నియామకాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతేనని బీఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నోటిఫికేషన్ వేసిందని ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పరీక్షలను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు పేర్కొ న్నారు. 2022 డిసెంబర్ 1న ముఖ్యమంత్రి కేసీఆర్ టీఎస్పీ ఎస్సీ ద్వారా 9,168 ఉద్యోగాల భర్తీ కోసం అసెంబ్లీలో ప్రకటన చేశారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల టీఎస్పీఎస్సీ ద్వారా జరగవలసిన పరీక్షను వాయిదా వేయ డం జరిగిందని అదే ఉద్యోగ ప్రకటనను 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ వేసి వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్నారని ఇది సీఎం రేవంత్ రెడ్డి మేమే వేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు.

రైతులకు అనుకూలంగా గోదాంలు: ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-మదనాపురం

రైతుల ధాన్యం తడవకుండా నిల్వ ఉంచేం దుకు అనుకూలంగా గోదాంలు తొడ్పడతాయని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనా పురం మండలం అజ్జకోలులోని ఊరతిప్ప దగ్గర లో నిర్మించిన ఎఫ్సీఐ గోదాంను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమిపూజలు చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడు తున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్‌ను పరామర్శించి చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేశారు.

విద్యార్థులు సరికొత్త మెలకువలతో అధ్యయనం చేసేందుకు సైన్స్ ల్యాబ్‌లు ఉంటాయని ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు. బుధవారం ఆయన మదనాపురం గురుకల పాఠశాలలో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ప్రయోగాలతో మంచి ఒరవడికతో సరికొత్త లక్ష్యాన్ని ఎంచుకోవాలనే పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, గురుకుల ప్రిన్సిపాల్ పరమేశ్వర్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, ప్రధాన కార్యదర్శి జగదీష్, నాయకులు వెంకట్ నారాయణ, రవీందర్‌రెడ్డి, ఆవుల రాఘవేంద్ర, వాకిట సత్యం, రాజిరెడ్డి, కృష్ణవర్ధన్, తోకల రవి, మహేందర్, దేవేందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ సి.శశిధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో 34 బ్లాకులకు గాను డేటా ఎంట్రీ నమోదు ప్రక్రియ రెండు రోజుల నుంచి కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం నాటికి 13 శాతం పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి తప్పు లేకుండా ఎంట్రీ చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు.

చెరుకు టన్నుకు రూ.4వేలు చెల్లించాలి

- చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్.గోపి



నవతెలంగాణ-ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకురూ.4వేలు, బోనస్ రూ.1వేయి చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రైతులు బుధవారం హైదారాబాద్‌లోని షుగర్ కెన్ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అదనపు కమీషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చెరకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో 2014లో 1.5 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 30 వేల ఎకరాల విస్తీర్ణం కి తగ్గిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చెరకు ధరకు షుగర్ రికవరీ 8.5 నుంచి 10.25 పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లిందన్నారు. 8.5 రికవరీ పద్ధతిలో ధర నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చెరకు పరిశ్రమలు మూతపడ్డుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉపాధి అవకాశాలు మరింత దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్రకార్యదర్శి బొంతు రాంబాబు , తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, మాదినేని రమేష్, డి బాల రెడ్డి, చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చా నరసింహారావు, తోటకూర రాజు, యనమద్ది లెనిన్, యనమద్ది రామకృష్ణ, శీలం సత్యనారాయణ రెడ్డి, కళ్యాణపు కృష్ణయ్య, ఐనాల రామలింగేశ్వర రావు, పులి కృష్ణయ్య, మాడపాటి రాజేష్, బి వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ -వనపర్తి రూరల్



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి , గౌరీదేవిపల్లి గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవనానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన పంచాయతీ పరిశుద్ధ కార్మికులకు సన్మానించారు. గౌరీదేవి పల్లెలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన సందర్శించి రైతులకు సకాలంలో డబ్బులు ఖాతాలో పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగపూర్ గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రేవల్లి మండలం కేంద్రం శివారు వద్ద గల రైతు వేదిక నుంచి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వరకు సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు కిల్లా గణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అటవీశాఖ కార్యాలయ ం వసతి గృహాలను ఆయన ప్రారంభించారు. ఖిల్లా గణపురం మండలం దొంతికుంట తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ సామూహిక భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు అంగన్వాడి కేంద్రాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని ఆయన వివరించారు. ఆయన వెంట డిపిఆర్ఓ సీతారాం, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో యువకుడికి జైలుశిక్ష

నవతెలంగాణ - మదనాపురం

డ్రంకెన్ డ్రైవ్‌లో ఓ యువకుడికి ఆరు రోజు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై వివరాల మేరకు గత నెల 19వ తేదీన మండల కేంద్రంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా కర్నూల్‌పట్టణానికి చెందిన వడ్డేగరి రాజు మద్యం తాగా వాహనం నడుపుతున్నట్లు గుర్తించి చెక్ చేయగా 200 రీడింగ్ దాటినట్లు గుర్తించి కేసు నమోదు చేసి బుధవారం కోర్టులో హాజరు పరుచగా జడ్జీ జానకి ఆరు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అనంతరం రాజును మహబూబ్‌నగర్ జైలుకి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా మాజీ సీఎం వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-తెలకపల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో మండల క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం క్లాస్‌మెంట్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసులు మహిళ శ్రీదేవికి కుట్టు మిషన్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళలు క్లాస్‌మెంట్ క్లబ్ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు బాబునాయక్ ఎంపిక

నవతెలంగాణ-అచ్చంపేట



అచంపేట మండలంలోని దేవులతండాకు చెందిన బాబునాయక్ జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి రమణ బుధవారం ఒక ప్రకటన వెల్లడించారు. 8వ ఫెడరేషన్ కప్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలు డిసెంబర్ 6 నుంచి 8 వరకు కర్ణాటకలోని కొడగు జిల్లా కుశాల్ నగర్‌లో జరుగనున్నాయి. మారుమూల గిరిజన తండాకు చెందిన బాబు నాయక్ జాతీయ క్రీడ పోటీలకు ఎంపిక కావడం పట్ల తండా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నిందితులు రిమాండ్‌కు తరలింపు



నవతెలంగాణ-కోడేరు

మండల శివారులో గల శివాలయం వెనుక భాగంలో ఒక పురాతన కాలం నాటి గణపతి శిలా విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఈ నెల 26న ధ్వంసం చేయగా అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా డిపార్ట్‌మెంట్‌కు చెందిన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని కోడేరు ఎస్ఐ గోకారి, వారి సిబ్బంది నేరస్తులు కర్ణాటక రాష్ట్రంకు చెందిన వారీగా గుర్తించి, తరువాత కర్ణాటక రాష్ట్రానికి వెళ్ళి ఆ ధ్వంసం చేసిన వ్యక్తులైన మహబూబ్ పాషా తండ్రి హుసేన్ బాషా, హుస్సేన్ బాషా తండ్రి మోదీన్ సాబ్, ఉస్మాన్‌లను గుర్తించి అందులో మహబూబ్ భాష, హుస్సేన్ భాషలను అదుపులో తీసుకొని విచారించగా వారు చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. అందులో ఉస్మాన్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. నేరస్తులు ఉపయోగించిన తుఫాను వెహికల్, ధ్వంసం చేయుట కొరకు ఉపయోగించిన సుత్తెను సీజ్ చేసి ఆ వ్యక్తులను బుధవారం రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్, సీఐ మహేష్, ఎస్సై గోకరి తెలిపారు.

సీఎంకు జీపీ కార్మికులు కృతజ్ఞతలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

సీఎం రేవంత్ రెడ్డి, సీతక్క గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడానిక ఒకటో తారీకు చెల్లించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గుర్తించి వాళ్ళ అకౌంట్లో బ్యాంక్ ఖాతాలు సెల్ నెంబర్లు తీసుకోవడం జరిగిందని గ్రామపంచాయతీ కార్మికుల కష్టాలను తెలిసి ఇంత మంచి నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికివారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల గ్రామ పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు ఇందాకంటి బాలస్వామి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన తమ గోడును ఎవరు పట్టించుకోలేదని సమ్మె సమయంలో గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేరుస్తానని హామీ ఇచ్చి నెరవేర్చినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో కార్మికులకు నాలుగు ఐదు ఆరు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని వాటిని కూడా పరిగణలోకి తీసుకొని వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య రాజేందర్, చంద్రకళ, బాలమ్మలు ఉన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా.. ఉదయ్ కుమార్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫోన్ ఆన్లైన్ ద్వారా గత మూడు నెలల క్రితం జరిగిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ ఎన్నికల్లో పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన జొన్నల బొగుడ వాసి దాసరి ఉదయ్ కుమార్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. పెద్దకొత్తపల్లి మండలం పెద్దకారపాల గ్రామానికి చెందిన పగడాల నాగబాబు మండల అధ్యక్షునిగా గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పర్యా టక సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు తనయుడు జూపల్లి అరుణ్ కుమార్ ఆశీస్సులతో బలపరిచిన అభ్యర్థిగా దాసరి ఉదయ్ కుమార్, పడాల నాగబాబు ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజ యం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులకు, పెద్దలకు ఎన్నికలలో ఓట్లు వేసిన వేయించిన ప్రతి ఒకరికి రుణపడి ఉంటాన్నని మాపై పెట్టిన భాద్యత ను ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కృషి చేస్తానని అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు అన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా.. బింగి మహేష్ యాదవ్ ఎన్నిక

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కొల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా చుక్కయిపల్లి గ్రామానికి చెందిన బింగి మహేష్ యాదవ్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా బింగి మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా విజయాన్ని అందించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

వికలాంగులకు పింఛన్ రూ.6వేలకు పెంచాలి

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలీశ్వర్

నవతెలంగాణ-కోడేరు



వికలాంగులకు పింఛన్ రూ.6వేలకు పెంచాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలీశ్వర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండలంలోని కొంత మంది వికలాంగులు కలిసి సొంతం డబ్బులతోనే ప్రపంచ వికలాంగుల దినోత్సవం జరుపుతూ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బుక్కులు అందజేశారు. వికలాంగులకు రూ.6వేలు పింఛన్ ఇవ్వాలని, కొత్త పింఛన్ మంజూరు చేయాలని, బ్యాక్ లాక్ ఉద్యోగాలు భర్తీ చేయాలని, వికలాంగులకు ఫ్రీ బస్సు ప్రయాణం కల్పించాలని మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రవణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే డిసెంబర్ 10న ఛలో హైదరాబాద్ జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవితేజ, మౌని కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు మీసాల కురుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే.స్వామి, మండల నాయకులు బద్దుల రాము, హరికృష్ణ, అచ్యుత్, చంద్ర గౌడ్, బక్కమ్మ, శీను పాల్గొన్నారు.

70ఏళ్ల తర్వాత...

పాలమూరు బిడ్డకు సీఎంగా అవకాశం

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- సీఎం సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తాం..!
- బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి రైతులు ఆగం కావొద్దు

నవతెలంగాణ-కల్వకుర్తి

70ఏళ్ల తర్వాత పాలమూరు ముద్దుబిడ్డకు ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బుధవారం జరిగిన మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మంత్రి జూపల్లి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి అధికారం పోయిన తర్వాత మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. 7 లక్షల 50 వేల కోట్ల అప్పులకు ఇప్పటికీ 70 వేల కోట్ల వడ్డీ చెల్లించామని అన్నారు. కేసీఆర్ పదేళ్ల అధికారంలో ఉండి తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్మి ప్రజలకు పంచిపెట్టడం గొప్పతనమా అంటూ ప్రశ్నించారు. ఉద్యోగులకు ఒకటవ తేదీ జీతాలు ఇవ్వలేని పరిస్థితి కేసీఆర్ ప్రభుత్వంలో చూసామని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన దాదాపు 40 వేల కోట్లు బకాయి పెట్టారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 20వేల కోట్లు బకాయిలు చెల్లించడం జరిగిందని గుర్తు చేశారు. ఇన్ని పనులు చేస్తుంటే అధికారం పోయిందని అక్కస్సుతో కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేశామని గుర్తు చేశారు. 21 వేల కోట్లతో రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ



చేశామని, గృహ జ్యోతి పథకం ద్వారా 200 లోపు యూనిట్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని వివరించారు. మహాలక్ష్మి గ్రూప్ సభ్యులకు పావలా వడ్డీ నిధులు మంజూరు చేశామని అన్నారు. ఇన్ని పనులు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాటలను రైతులు ఆగం కావద్దని సూచించారు. దేశానికైనా, రాష్ట్రానికైనా కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లాలో నెలకొన్న సమస్యలని పరిష్కరించుకుందామని అన్నారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గంలో దాదాపు లక్ష పదివేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. నియోజవర్గంలో రోడ్ల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయితే కల్వకుర్తి నియోజకవర్గానికి 4,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని వివరించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎన్ని వేషాలు వేసిన ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని ముందుకు సాగుతున్న నాయకులకు, కార్యకర్తలకు తప్పనిసరి గుర్తింపు ఉంటుందన్నారు. అందరికీ ఒకేసారి పదవులు రావాలంటే కష్టమని అన్నారు. కమిట్మెంట్‌తోని చేసే వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గానికి సాగునీరు రావడంలో మంత్రి జూపల్లి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఇప్పటికే రోడ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగింది. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అన్నారు. మన ప్రాంతానికి చెందిన వ్యక్తి సీఎంగా ఉండడంవల్ల మన ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో గత ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, మోతిలాల్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, శానవాజ్ ఖాన్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

లెప్రసీ డబ్బులు చెల్లిస్తేనే సర్వే కొనసాగిస్తాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు
- కలెక్టరేట్‌ను ముట్టడించిన ఆశా వర్కర్లు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 2 రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో లెప్రసీ సర్వే చేయాలని ఆశలకు జిల్లా అధికారులు చెప్పడం వెంటనే లెప్రసీ సర్వే కోసం ట్రైనింగ్లు కూడా ప్రారంభించారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని, పల్స్ పోలియో పెండింగ్ డబ్బుల్లో చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఉప వైద్యాధికారి వెంకట దాస్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2023 సగం జిల్లాలకు 2024లో మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఆశాలు పనికి చేసిన డబ్బులు 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిల్లాలకు పంపిణీ చేయడం జరిగింది. కానీ జిల్లా అధికారుల నిర్లక్ష్య ఫలితంగా అవి ఆశలకు చేరకుండా ప్రభుత్వ కాగితాలలో రికార్డుల వరకే పరిమితమైయాయన్నారు. నేటికీ వచ్చిన డబ్బులు ఆశలకు చెల్లించలేదు. ఈ అంశంపైన కమిషనర్ ఆఫీసులో సంబంధిత అధికారులను మా యూనియన్ ఆధ్వర్యంలో కలిసినప్పుడు రెండు సంవత్సరాల సర్వే డబ్బులు మేము రిలీజ్ చేసి చాలా కాలం అయింది. సర్వే కన్నా ముందే ఈ బడ్జెట్ మేము రిలీజ్ చేస్తున్నామని అధికారులు చెప్పడం, మరి వచ్చిన డబ్బులు జిల్లాలో ఎక్కడికి పోతున్నాయని ఆయన ప్రశ్నించారు. 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాక ఆశలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. సంవత్సరంలో తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వ మోసం చేస్తూ ఇప్పుడు మళ్లీ కొత్తగా లెప్రసీ సర్వే చేయాలని అధికారులు ఒత్తిడి చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. గతంలో కరోనా సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా ఆశలు ప్రాణాలకు తెగించి పనిచేస్తే 16 నెలల కరోనా రిస్క్ అలవెన్స్ చెల్లించకుండా వచ్చిన డబ్బులను అధికారులు పక్కదారి పట్టించారన్నారు. ఇప్పటికైనా అధికారులు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని లేదంటే రేపటి నుంచి సర్వే నిలిపివేయాలని ఆయన ఆశ వర్కర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు స్పందించి సగం డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ఆశ వర్కర్లు వినలేదు. మొత్తం డబ్బులు చెల్లిస్తేనే సర్వే చేస్తామని ఆశలు డిమాండ్ చేయడంతో అధికారులు వినతిపత్రం తీసుకొని వేణు తిరగడం జరిగింది.కార్యక్రమంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, ఉపాధ్యక్షురాలు స్వప్న, శ్రీదేవి, వసుంధర, నర్మదా, యూనియన్ నాయకురాలు కృష్ణవేణి, భాగ్యమ్మ, వెంకటమ్మ శకుంతల, సువర్ణ, మానస, లక్ష్మి, చంద్రకళ, మాణిక్యమ్మ మమత, నర్మదా, శోభ, కృష్ణవేణి, శ్రీదేవి, అమీనా తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన.. ప్రజా విజయోత్సవ సంబరాలు



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా, ఊరుకొండ మండల కేంద్రంతోపాటు ముచ్చర్లపల్లి, రాచాలపల్లి గ్రామాల్లో కళాజాతం బృందం ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు కళాజాత బృందం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ రామ్ కోటి, ఎంపీడీఓ కృష్ణయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం అధికారులందరూ పనిచేయాలని వారు సూచించారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఎంపీడీవో కృష్ణయ్య తిమ్మన్నపల్లి, రేవల్లి, రాచాలపల్లి నర్సరీలను సందర్శించి బ్యాగ్ ఫిల్లింగ్ పనులను మూడు రోజుల్లో పూర్తి చేయుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం వారాంతపు సమీక్షా సమావేశం నిర్వహించి అందరు పంచాయతీ కార్యదర్శులు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి నర్సరీల నిర్వహణ, ఆడిట్ రిపోర్టుల తయారు గూర్చి వివరించారు. డిసెంబర్ 7 నుంచి ప్రారంభం కాబోతున్న ముఖ్యమంత్రి కప్ 2024 ఆటల పోటీలలో పాల్గొనుటకు క్రీడాకారులు ఆన్‌లైన్‌లో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోనుటకు ప్రచారం చేయుటకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో 100శాతం ఇంటి పనులు వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, కళాజాత బృందం, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నలుగురు పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

నవతెలంగాణ-అచ్చంపేట

పంచాయితీ నిధులను దుర్వినియోగం చేసినందుకు నలుగురు గ్రామ పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పలకపల్లి గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం చేసినట్లు గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య మరికొందరు జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. డివిజన్ పంచాయతీ అధికారి వెంకట ప్రసాద్, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 15 రోజుల క్రితం గ్రామపంచాయతీలో విచారణ జరిపారు. నివేదికను జిల్లా అధికారులకు పంపించారు. పరిశీలించిన జిల్లా అధికారులు పలకపల్లి గ్రామ పంచాయతీలో పనిచేసిన నలుగురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. టీ.కృష్ణయ్య పంచాయతీ కార్యదర్శి మే 5, 2022 నుంచి డిసెంబర్ 26, 2022 వరకు పనిచేశారు. ఈ కాలంలో ఒక లక్ష 96,823 రూపాయలు, విజయ్ కుమార్ డిసెంబర్ 27, 2022 నుంచి అక్టోబర్ 5, 2023 వరకు ఒక లక్ష 38వేల రూపాయలు, ఎం.లక్ష్మి అక్టోబర్ 6, 2023 నుంచి జూలై 7, 2024 కాల వ్యవధిలో రూ.31,500, ప్రస్తుతం పంచాయతి కార్యదర్శిగా పని చేస్తున్న కళావతి 3,98,710 రూపాయలు పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని అధికారులు గుర్తించారు. దీంతో బుధవారం పై నలుగురు కార్యదర్శులు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.



తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అల్వాల రమేష్ గౌడ్ ఎన్నిక



కొల్లాపూర్ రూరల్ : యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కొల్లాపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కొల్లాపూర్ మున్సిపల్ 15 వార్డు (చౌటబెట్ల) అల్వాల రమేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకముంచి కొల్లాపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా విజయాన్ని అందించిన తాలూకా యువ ఓటర్ మహాశయులకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయ దుందుభి

నవతెలంగాణ-కోడేరు



మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లాలోనే మండల కేంద్రానికి చెందిన పోడేండ్ల జగన్మోహన్ 1047 ఓట్ల ఆధిక్యతతో విజయ దుందుబి మోగించారు. మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు కృషితో జగన్మోహన్ గెలుపుపై కాంగ్రెస్ నేతలు ఆనందం వ్యక్తం చేస్తూ మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, మిద్దె రామకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, పోడేండ్ల సురేష్, చామంతి రాజు, తిరుపతయ్య జగన్మోహన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

వేళకు బస్సులు నడపాలి

- వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రానికి వేళకు బస్సులు నడపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడేరు మండల కేంద్రానికి వేళకు బస్సులు రాకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు నానా అవస్థలకు గురవుతున్నారని ఆయన అన్నారు. అలాగే ఉదయం ఏడున్నరకు కోడేరుకు వచ్చే హైదరాబాద్ బస్సు ఒకరోజు వచ్చి రెండు రోజులు రాకపోవడం, సమయానికి కూడా రాకపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బస్సులు వేళకు నడిపే విధంగా ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని కోడేరు మండల కేంద్రానికి వేళకు బస్సులు నడిచేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా మండల కేంద్రానికి పలు గ్రామాల నుంచి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణానికి ఆటంకం కలుగుతుందన్నారు. మండల కేంద్రానికి సరైన రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా మంత్రి చొరవ తీసుకోవాలని కోరారు.

'ఎస్సీ ఎస్టీల అంటే చిన్న చూపా'..

నవతెలంగాణ-వంగూరు



ఎస్సీ, ఎస్టీలు అంటే ఇంత చిన్న చూపు చూడడం సరియైన పద్ధతి కాదని కొందరు తప్పు పట్టారు. బుధవారం జరిగే కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయటం చాలా సంతోషకరమే, ప్రమాణ స్వీకారం కోసం వేసిన ఫ్లెక్సీలో మండల ఎస్సీ, ఎస్టీల ఏ ఒక్క నాయకుని ఫోటో వేయకపోవడం తో ఎస్సీ, ఎస్టీలు మండల స్థాయి లీడర్లు లేరా 27 గ్రామపంచాయతీలో ఎస్సీ, ఎస్టీ లీడర్లే లేరా, అంత చిన్న చూపు ఎందుకు మేం ఓటరుగా మాత్రమే పనికొస్తామా, మీటింగ్‌లకు జనాలను తరలించడానికి మాత్రమే పనికొస్తామా అని కొందరు లీడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో జరుగుతున్న పొరపాట్లను సర్ది చెప్పి ఏ ఒక్క లీడర్ పట్టించుకోక పోవడం, ఎవరికి వారే యమునా తీరు అను చందంగా వివరిస్తున్న తీరు మండలంలో ఉందని తెలుస్తోందన్నారు. మండలంలో ఎస్సీ, ఎస్టీలు ఉన్నారని గుర్తుంచుకోండన్నారు.

నిత్య అన్నదానానికి విరాళం



నవతెలంగాణ-అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వరంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు బుధవారం రూ.25వేలు విరాళం ఇచ్చారు. మార్కెట్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పురోహితులు ఆలయ చరిత్ర గురించి వారికి వివరించారు. నిత్య అన్నదానానికి విరాళం ఇచ్చినందుకు దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సతీష్, రామకృష్ణ, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి జన్మదిన సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దానం బాలరాజ్ బుధవారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ఎస్పీ



నవతెలంగాణ-నారాయణపేట

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. వాలీబాల్ నేషనల్ కు సెలెక్ట్ అయిన జెడ్ పీ హెచ్ ఎస్ గుండుమాల్ స్కూల్లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థినీ కే.లావణ్య, వాలీబాల్ కోచ్ ఎండీ సాధిక్‌లు ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మెదక్‌లోని చేగుంటలో రాష్ట్రస్థాయి సిఎం కప్ పో టీల్లో పాల్గొని జాతీయస్థాయిలో 7వ తేది నుంచి 16వ తేది వరకు ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే జాతీయస్థాయిలో పాల్గొనడం జరుగుతుందని, అందుకు ఎస్పీ విద్యార్థిని, విద్యార్థి తండ్రి నగేష్‌ను కోచ్ ఎండి.సాధిక్‌ను అభినందించి శాలువాతో సన్మానించారు. విద్యార్థిని జాతీయస్థాయిలో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో గెలువలని కోరారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని అలాగే రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో క్రీడలలో పాల్గొనాలని ఎస్పీ తెలిపారు.

పోలీస్ జాగిలాలను పరిశీలించిన ఎస్పీ..



జిల్లా కేంద్రంలోనీ సుభాష్ రోడ్ లోనీ పత్తి బజార్ కాలనీలో గల పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో పోలీసు జాగిలాల కోసం ఏర్పాటు చేసిన గదులను, జగిలాలను ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం పరిశీలించారు. ఖాళీ స్థలం మొత్తం క్లీన్ చేయించాలనీ, మొక్కలు నాటాలని ఆర్ ఐ కు సూచించారు. ప్రతి రోజూ వాటికి ఫుడ్ సమయానికి అందించాలని మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలని, జగిలాలతో తరచుగా జిల్లాలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నూతనంగా శిక్షణ పొంది వస్తున్న స్నైపర్ డాగ్ లక్కీ కోసం నూతన గదిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో పోలీస్ జాగిలాలను జిల్లా ప్రజల భద్రత, రక్షణ కొరకు జిల్లాలో దొంగతనాలు, హత్యలు, మాదక ద్రవ్యాలను తదితర వాటిని త్వరితగతిన గుర్తించే విధంగా పోలీసులకు సహాయంగా శిక్షణ పొందిన జాగిలాలు జిల్లా కేంద్రంలోనే ఉంటాయని, అత్యవసర సమయంలో వాటి సేవలు వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ఎస్పీతో పాటు ఆర్ ఐ నరసింహ, పోలీస్‌జాగిలాల శిక్షకులు, కానిస్టేబుల్స్ రాజేశ్వర్‌రెడ్డి,రవి,నరేందర్ ఉన్నారు.

పేట జిల్లా యుత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కోట్ల మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ - ధన్వాడ

జిల్లా యూత్ ఓట్లు మొత్తం 9,775 కాగా 5,511 ఓట్లు మధుసూదన్ రెడ్డి కి రావడం జరిగింది. తన ప్రత్యర్థి మనోజ్ కుమార్‌పై 1670 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన కోట్ల మధూసూదన్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు శాలువాతో సన్మానించి అభినందించారు.

కాంగ్రెస్ యువత మండల అధ్యక్షుడిగా గున్నాల నీలకంఠ



నవతెలంగాణ-నవాబ్‌పేట

కాంగ్రెస్ పార్టీ యువత మండల అధ్యక్షుడుగా గున్నాల నీలకంఠ గెలుపొందారు. ఈ సందర్భంగా గత రెండు నెలలుగా సోషల్ మీడియాలో యువత అధ్యక్షుడు ఎన్నుకునేందుకు పలువురు యువకులు పోటీ పడడంతో గున్నాల నీలకంఠంకు అత్యధికంగా ఓట్లు రావడంతో గెలుపొందారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల యువత అధ్యక్షుడుగా తనను ఎన్నుకున్న యువతకు ధన్యవాదాలు తెలిపారు. తనకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు..

మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ శ్రావణ్ కుమార్



నవతెలంగాణ - నవాబ్ పేట

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన మెడికల్ ఆఫీసర్‌గా శ్రావణ్ కుమార్ బుధవారం భాద్యతలు చేపట్టిన సందర్భంగా సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్‌కు శాలువా కప్పి పూలబొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మం డల ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తనవంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది శరభ లింగం శ్రీనివాసులు, రాములు డాక్టర్ తేజశ్రీ, స్వామి, ఫార్మసిస్టు రాఘవేందర్, ఏఎన్ఎంలు, నర్సులు , సిబ్బంది పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



రాజాపూర్ : మండలంలోని వివిధ గ్రామాలలో జడ్చర్ల ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించి పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బుధవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రంగారెడ్డిగూడ గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ అలాగే నూతన సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. కల్లేపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్డు, డ్రైనేజ్‌లను ప్రారంభోత్సవం చేశారు. నాన్ చెరువుతండాలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన, సోమల నాయక్ తండాలో బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇదిగానిపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజ్ ప్రారంభం, సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజాపూర్ మండల కేంద్రంలో బీటీ రోడ్ నిర్మాణానికి, 4సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చేన్నవెల్లి గ్రామంలో నూతన అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. దోండ్లపల్లి గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే దోండ్లపల్లి నుంచి ఇప్పటూరు వరకు రూ.కోటి 60 లక్షలతో నూతన రోడ్ నిర్మాణానికి , గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో సీసీరోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దోండ్లపల్లి, చొక్కంపేట్ గ్రామాలలో 600 ఎకరాల ప్రజల అసైన్ భూమి కబ్జాకు గురి కావడం జరిగిందని ఎస్సీ కమిషన్‌తో మాట్లాడి విచారణ జరిపిస్తానని కబ్జాదారులను విడిచిపెట్టె ప్రసక్తి లేదని ఆయన తెలిపారు.

ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం



నవతెలంగాణ-నారాయణపేట

ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా అటవీ శాఖ వారు మండలంలోని ఎక్లాస్ పూర్ ఎకో పార్క్‌లో ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వనదర్శిని, వన్యప్రాణులు, అడవిలో అగ్నిప్రమాదం అటవీ రక్షణపై అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రజలకు అటవీలో జరిగే అగ్ని ప్రమాదాలు వాటి నివారణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, నారాయణపేట జిల్లా ఫారెస్ట్ సిబ్బంది రేంజ్ అధికారి పీ.వంశీ కృష్ణ, సెక్షన్ అధికారులు పీ.పద్మారావు, కె.సత్యనారాయణ , బీట్ అధికారులు ఎం. నవీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం చెల్లించాలి

- **సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీ.వెంకట్రామ రెడ్డి, బాల్‌రామ్**



నవతెలంగాణ-నారాయణపేట

ఆశా కార్యకర్తలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ.వెంకట్రామ రెడ్డి, బాల్‌రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కేంద్రం లోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు ముందర ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 25 నుండీ అక్టోబర్ 9 వరకు 15 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తగా సమ్మె సందర్భంగా అప్పటి వైద్య కమిషనర్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్న ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న లెప్రసీ సర్వే బిల్లును వెంటనే విడుదల చేసిన తర్వాతనే లెప్రసి సర్వే ప్రారంభించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ముందుకు రాకపోవడం శోచనీయమని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆరోగ్యాలను కాపాడుతూ 24గంటల పాటు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు.

2024 ఫిబ్రవరి 9 వైద్య కమిషనర్‌తో జరిగిన చర్చల్లో రూ.50లక్షల ఇన్సెరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్న హామీని, అంత్యక్రియల ఖర్చులు రూ.50వేలు, రిటర్మెంట్ బెనిఫిట్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీ ఇచ్చి ఇదివరకు నెరవేర్చడం లేదని విమర్శించారు. అనంతరం 13 పీహెచ్‌సీల ఆశా నాయకుల బృందంతో కలిసి కలెక్టరేట్ వెళ్లి ఏఓ జయసుధ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు, గోవింద రాజ్, జోషి, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ ఆశా యూనియన్, జిల్లా నేతలు అనురాధ, షబేరా బేగం, గోవిందమ్మ స్వాతి, రాధిక, నాగమణి, తదితరులతో పాటు జిల్లావ్యాప్తంగా వివిధ పీహెచ్‌సీ పరిధిలోని 500 మంది ఆశాలు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగాకనే.. కూలుస్తారా..?

- **స్థితిలవస్థకు చేరిన వాటర్ ట్యాంక్**
- **భయాందోళనలో చుట్టుపక్క వాసులు**
- **పట్టించుకోని అధికారులు**



నవతెలంగాణ-క్రిష్టా

మండల పరిధిలోని ఆయినపూర్ గ్రామంలో మంచినీటి ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందోనని ట్యాంక్ చుట్టు ఉన్న ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసినా, పట్టించుకోవడంలేదని, మంచినీటిని సరఫరా చేసేందుకు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించారు. అప్పట్లో గ్రామ జనాభాకు తగిన సామర్థ్యం ఉన్న ట్యాంక్ నిర్మించారు. అప్పట్నుంచి ఇప్పటి వరకు కనీస మరమ్మతులు చేయలేదు. ట్యాంక్ శిథిలావస్థకు చేరి ప్రమాదకర స్థితికి చేరడంతో నీరు నింపడం కూడా ఆపేశారు. దీంతో ట్యాంకు దినేదినే శిథిలావస్తకు చేరి ట్యాంక్ పడిపోతుందోనని స్థానికులు ఆందోళనకు గురవు తున్నారు. ప్రమాదం జరిగాకనే దీన్ని కూలుస్తారా అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియజేసినా, పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో చుట్టుపక్కల ఉన్న గృహాల వారికి కంటికి నిద్ర లేకుండా బిక్కు, బిక్కుమంటూ, గడుపుతున్నారని. ఇప్పటికైనా అధికారులు స్పందించి శిథిలవస్థలో ఉన్న ట్యాంకులు కూల్చివేయాలన్నారు.

వెంటనే కూల్చివేయడానికి కృషి చేస్తాం..

పై అధికారుల నివేదిక ప్రకారం టెండర్ పిలిచి రూపాయి లక్షతో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకును కూల్చివేయడానికి ప్రతిపాదనలు పంపించాం. గ్రామపంచాయతీలో నిధులు వచ్చాక వెంటనే కూల్చివేస్తాం.

– జానయ్య, ఎంపీడీవో.

ఉన్నత అధికారులకు నివేదిక పంపించాం..

గ్రామంలో స్థితిలో చేరిన వాటర్ ట్యాంక్‌ను కూల్చివేయడానికి సమగ్రమైన నివేదిక ఉన్నత అధికారులకు పంపించాం. ఆదేశాలు వచ్చిన తర్వాత కూల్చివేస్తాం.

– శ్రీకాంత్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

- **మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు సూర్య ప్రకాష్ రెడ్డి**



నవతెలంగాణ-ఊట్కూర్


అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఊట్కూ ర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విజయం సాధించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బుధవారం నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలుపై వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలో వచ్చిన తర్వాత దశలవారీగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రేషన్ కార్డు ఇంద్రమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాలు త్వరలో అమలు ప్రభుత్వం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కృషితో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా సంగంబండ బ్యాక్ వాటర్ నుంచి ఊట్కూర్ గ్రామ పెద్ద చెరువుకు నీరు నింపటం జరుగుతుందని అక్కడి నుండి జయమ్మ చెరువుకు, అలాగే ఉట్కూరు చుట్టుపక్కల గ్రామాల చెరువులకు నీళ్ల నింపడంతో మండలంలోని బీడుబడిన భూములను పుష్కలంగా సాగునీరు అంది సస్యశ్యా మలంగా మారి రైతులందరూ బాగుపడతారన్నారు. సంగం బండ దగ్గర ఉన్న బండను తొలగించి దాదాపు 20 గ్రాములకు సాగునీరు అందించిన ఘనత మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి దక్కిందన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులకు రాజు చేయటమే ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి నిరంతరం ప్రజల సంక్షేమ కోసం పనిచేస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్‌ఫండ్, ఎల్‌ఓసీలు ఎక్కువ శాతం మంజూరు కావటం పట్ల మక్తల్ నియోజకవర్గం సభ్యులు వాకిటి శ్రీహరి యొక్క కృషి ఎంతో ఉందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో నియోజవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు.

మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మహిళలకు ఆర్థికంగా ఎదగాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే మహిళా సంఘాల సభ్యులకు క్యాంటీన్‌లు మంజూరు చేస్తుందన్నారు. గతంలో గ్రామాల అభివృద్ధి కోసం మాజీ సర్పంచులు అభివృద్ధి పనులు చేసి సంవత్సరాలు అవుతున్న బిల్స్ రాకపోవటంతో మాజీ సర్పంచ్‌లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే చేసిన పనులకు రావలసిన బిల్లులు అయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కులగరణ సర్వే చేయించడం జరిగిందని దీంతో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆశ భవం వ్యక్తం చేశారు.

వరి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురండి

- **పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి**



నవతెలంగాణ-ఊట్కూర్

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కేంద్రాల లో వరిధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో నే వరిధాన్యాన్ని రైతులు తీసుకుని రావాలని పీఏసీ ఎస్ చైర్మన్ బాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నవతెలంగాణకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు.

నవ : మండలంలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి?

చైర్మన్ : మండలంలో 5 వరి కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. వాటిలో ఊట్కూర్, బిజ్జారం పల్లి, చిన్నపొర్ల, పులి మామిడి, పెద్ద జట్రం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

నవ : ఇంతవరకు ఎన్ని క్వింటాళ్ల వరి కొనుగోలు చేశారు?

చైర్మన్ : మంగళవారం వరకు ఐదు వరి కొనుగోలు కేంద్రాలలో 292 రైతుల నుంచి 14,330 క్వింటాల్ వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగింది.

నవ : ఎన్ని రోజులకు రైతుల ఖాతాలో డబ్బు జమ అవుతున్నాయి?

చైర్మన్ : వరి కొనుగోలు చేసిన వెంటనే రెండు, మూడు రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయి.

నవ : బోనస్ రూ.500 రైతులకు వస్తున్నాయా?

చైర్మన్ : వరిధాన్యం రైతులు అమ్మిన వెంటనే వారికి జమ అయ్యే డబ్బులకు కలిసి బోనస్ డబ్బులు కూడా జమవుతున్నాయి.

నవ : వరి కొనుగోలు కేంద్రాల దగ్గర ఎలాంటి సౌకర్యాలు కల్పించారు?

చైర్మన్ : వరి కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచినీటి తదితర సౌకర్యాలు కల్పించడం జరిగింది.

నవ : సరిపోయేటంత గన్నీ బ్యాగులు ఉన్నాయా ?

చైర్మన్ : రైతులకు సరిపోయేటంత గన్నీ బ్యాగ్స్ ఉన్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేవు. అవసరమైన గన్నీ బ్యాగ్‌లు ఎప్పటికప్పుడు తెప్పింస్తున్నాం.

నవ : వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే రైతులకు మీరు ఎలాంటి సూచనలు చేస్తున్నారు?

చైర్మన్ : రైతులు వరి ధాన్యాన్ని తక్కువ తేమ శాతానికి చూసి తీసుకుని రావాలి. ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల దగ్గరకే రైతులు వరి ధాన్యాన్ని తీసుకుని వచ్చి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా రైతుల ఖాతాలో జమ అవుతాయి. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల దగ్గరనే వరి ధాన్యాన్ని తీసుకురాలి. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు బిల్స్ కొట్టించడం జరుగుతుంది.

మార్కెట్ కమిటీ పాలకవర్గ .. ప్రమాణస్వీకారానికి ఎమ్మెల్యే రాక



నవతెలంగాణ - నవాబ్‌పేట

బాలాజీ మార్కెట్ యార్డు కమిటీ పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారానికి ఎంఎల్ఏ అనిరుద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హరలింగం, వైస్ చైర్మన్ గాతులసి రాంనాయక్‌లు 14డైరెక్టర్ లతో ప్రమాణ స్వీకారం చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు,రైతులు, అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కూచూర్ గ్రామ అంగన్వాడీ భవనం, కారుకొండ రోడ్డు శంఖు స్థాపన, తీగలపల్లి గేటు దగ్గర బీటీ రోడ్డు శంఖు స్థాపన, మండల కేంద్రంలో సీసీ రోడ్లు, కేశవరావు పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం శంకుస్థాపన, చౌడూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు మరుగుదొడ్ల శంఖుస్థాపన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారని పేర్కొన్నారు.

గణిత ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా విద్యాశాఖ అధికారి



నవతెలంగాణ-ఊట్కూర్

గణిత ఉపాధ్యాయులుగా మారిన జిల్లా విద్యాధికారి ఎం.గోవిందరాజు విద్యార్థులకు తరగతి గదిలో విద్యాబోధన చేశారు. మండలంలోని పగడిమారి గ్రామ ఎంపీ యూపీఎస్ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో వెళ్లి విద్యార్థుల విద్య సామర్థ్యాలు పరిశీలించారు. విద్యార్థులతో గణితం లెక్కలు బోర్డుపై వేసి విద్యార్థులకు బోధించి వారి ద్వారా లెక్కలు చేయించారు. అనంతరం పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతిరోజు తప్పకుండా విద్యార్థుల హాజరు అయ్యే విధంగా కృషి చేయాలిని సూచించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా విద్య బోధనలు చేయాలన్నారు. విద్యార్థులలో సామర్థ్యాలు వచ్చేవిధంగా పాటలు బోధించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం ఉండేలా చూడాలని సూచించారు. లైబ్రరీ పుస్తకాలు చదివేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను సూచించారు అనంతరం పాఠశాలలో రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టో రల్ అధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలో గ్రౌండ్ హై స్కూల్‌లో జిల్లాస్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ బుధవారం నిర్వహించారు. జన విజ్ఞాన కేంద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు సైన్స్ చెకు ముఖి టాలెంట్ టెస్ట్ పేపర్ విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి, వారిలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి, శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలనాసక్తిని రేకెత్తించడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్ర వేత్తలుగా ఎదగడానికి, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి తోడ్పడే విధంగా సైన్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చెకుముఖి సైన్స్ ప్రతిభ పరీక్షను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రౌండ్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు దత్తు రావు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భీమయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, జిల్లా నాయకులు పవన్ కుమార్, భాను ప్రసాద్, మండల నాయకులు కవితా, శ్రావణి, మహేశ్వరి, అరుణ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

- **రాజ్ కుమార్ రెడ్డి**



నవతెలంగాణ - ధన్వాడ

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. బుధవారం నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి 18 మహా పడిపూజ మహోత్సవం అ య్యప్ప స్వాముల జయజయ ధ్వానాల మధ్య, భక్తుల కోలాహలం నడుమ కన్నుల పండువగా జరిగింది. దేవేందర్ గౌడ్ గురుస్వామి చేపట్టిన అయ్యప్ప స్వామి 18వ పడిపూజా మహెూత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లంపల్లి గ్రామంలో కనివిని ఎరుగని రీతిలో అయ్యప్ప స్వామి మహా పడి పూజను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
గురువారం | డిసెంబర్ 05, 2024 | www.navatelangana.com

గ్రూప్ - 4 అభ్యర్థులకు నియామక పత్రాలు



నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

జిల్లాలో టీజీపీఎస్సీ గ్రూప్ -4 పరీక్షల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకుముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు.బుధ వారం ఐ.డీ.ఓ.సీ ఆవరణలో ఏర్పాటు చేసిన బస్సులను అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ప్రజా పాలన- ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దపల్లిలో జరిగే యు వ వికాసం కార్యక్రమానికి గ్రూప్-4 కు ఎంపికైన అభ్యర్థులు హాజర వుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా నుంచి ఎంపికైన 98 మంది గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలను అంద జేస్తారని తెలిపారు. జిల్లా ఐ.డీ.ఓ.సీ నుంచి ఉదయం మూడు (3) ప్రత్యేక బస్సుల్లో అందరినీ పెద్దపల్లికి తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రయాణ సమ యంలో అభ్యర్థులకు భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందు బాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.ఓ. వీర భద్రప్ప, ఎస్సి కార్పొరేషన్ ఈడి రమేష్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

నూతన సీఈఓగా ఎం. భీమార్జున్ రెడ్డి

నవతెలంగాణ - గట్టు



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) నూతన సీఈఓగా ఎం. భీమార్జున్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అయిజ ప్యాక్స్‌లో సేవలం దిస్తున్న భీమార్జున్ రెడ్డికి ఇటీవల గట్టు ప్యాక్స్‌కు బదిలీ అయ్యింది. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది, రైతులు ఆయనను సన్మా నించి, స్వాగతం పలికారు.అనంతరం భీమార్జున్ రెడ్డి సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ సీఈఓ పదవి ఖాళీగా ఉండకుండా వెంటనే భీమార్జున్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడం శుభపరిణామమన్నారు. రైతులకు సేవలందించడంలో ఆయన దక్షులని, ప్యాక్స్ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల అవసరాలకు అందరూ సహకరించి పనిచేయాలని, సంఘం బలో పేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతులు సహకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహాదేవప్ప, డైరెక్టర్లు రఘుశెట్టి, మహేశ్వర్ రెడ్డి, సుధాకర్ గౌడ్,తిమ్మప్ప, సూపర్‌వైజర్ రవి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా నీలిపల్లి ప్రవీణ్

- కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడిగా తిమ్మప్ప
- అభినందించినఉపసర్పంచ్‌ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని నీలపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. తిమ్మప్పను మల్లకల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా ఎన్ను కున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్ష కమిటీ ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ ఎన్నికలలో మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామానికి చెందిన అడ్డాకుల ప్రవీణ్ జనరల్ కేటగిరిలో జిల్లా జనరల్ సెక్రెటరీగా, మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా తిమ్మప్పలు ఎన్నికయ్యారు.వీరికి ఉపసర్పంచ్‌ల సం ఘం మాజీ జిల్లా అధ్య క్షుడు పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్ అభినందించారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీ పరంగా రాజకీయపరంగా మరిఎంతో ఉన్నతమైన స్థాయిని చేరుకోవాలని అన్నారు. ఎన్నికకు సహకరించిన మండల,జిల్లా యూత్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

తిమ్మప్పస్వామిని దర్శించుకున్న మఠాధిపతులు

నవతెలంగాణ - మల్దకల్



మండల కేంద్రంలోని కలియుగ వైకుంఠ ఆది శిలాక్షేత్రం స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తం భప్రతిష్ఠ మహా కుంభాభిషేకం విగ్రహ ప్రతిష్ఠలు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఉడిపి ఫలిమారు మఠా ధితులు విద్యాధీశ తీర్థ స్వామిని దేవాలయం తరపున పట్వారి అరవిందరావు, మఠాధికారి మధుసూదనాచారి, అధ్యమద్వేషాచారి ఆహ్వానించారు. ఈ మేరకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి స్వామివారి ఆశీస్సులు అందుకు న్నారు. రెండవ రోజు కొనసాగిన కుంభాభిషేక ప్రతిష్ఠలహోమాలు, స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరగనున్న మహా కుంభాభిషేకం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిష్ఠ హోమాలు బుధ వారం కొనసాగాయి. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రమే షాచారి, రామాచారి సొన్ని, మధు సూదనాచారి ప్రసన్న ప్రద్యుమ్న అజిత్ ప్రాణేష్ తదితరులు వేదమంత్రాలతో హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాలకు ధాన్యాధివాసం నిర్వహించి పూజలు చేశారు.కార్యక్రమంలో మంత్రా లయం ప్రహ్లాదచారి బాబురావు చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

అకారణంగా దాడి చేసిన వారిపై..
చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు

నవతెలంగాణ - మల్దకల్



మండల కేంద్రంలో కుమ్మరి బుచ్చన్న, కుమ్మరి ఆంజనేయులు, కుమ్మరి జమ్ములమ్మలపై కోడెదూడ విషయంలో ఆకారణంగా ఇంటి పక్క వారైనా కుమ్మరి కిస్టన్న, కుమ్మరి చంద్రన్న,కుమ్మరి పరుశురాముడు, కుమ్మరి పురుషోత్తం, విజయ్, శంకరమ్మలు అకారణంగా తమపై దాడి చేశారని , దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.గతంలో కూడా ఈ రకమైన దాడులకు పాల్పడ్డారని బాధి తుడు కుమ్మరి బు చ్చన్న ఆవేదన వ్యక్తంచేశారు. అకారణంగా దాడికి చేసి, బెదిరింపులకు పాల్పడమే గాక చంపుతామని బెదిరిస్తున్నారని తనకు ప్రాణహాని ఉందని, వీరిపై చట్టపరమైన చర్యలు చేపట్టి న్యాయం చేయాలని ఎస్పీ కార్యాల యంలో కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

మధ్యాహ్నం భోజనం తనిఖీ

నవతెలంగాణ - ధరూర్

మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హరిజన చెర్రీ, జెడ్పీ హెచ్ఎస్ ధరూరు, మార్ల బీడు ,ఎంజె బి టి బి సి కేజీబీవీ కేటీ దొడ్డి పాఠశాలలను మండల విద్యాధికారి రవీంద్ర బాబు బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు వండాలని కూరగాయలు , బియ్యం శుభ్రంగా కడిగి ఎలాంటి అపరిశుభ్రంగా లేకుండా మంచినీటితో వంటలు చేయాలని, నాణ్యమైన కూరగాయలను వండాలని పుచ్చు ఉన్న వాటిని వండ కూడదని వంట ఏజెన్సీల వారికి సంబంధిత పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు సూచించారు. ఎంఈఓ సీఆర్ పీ, బతుకన్న ఉన్నారు.

ఆటో బోల్తా - ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - మల్దకల్

మండలం మంగంపేట, సద్దలోని పల్లి స్టేజి మధ్యలో ఆటో బోల్తా పడి నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురికి ,డ్రైవర్‌కు గాయాలయ్యాయి. సాయంత్రం సమయంలో సద్దలోని పల్లి గ్రామానికి చెందిన రైతులు పొలం పనులు ముగించుకొని ఇంటికి ఎద్దుల బండి పై వెళుతుండగా ఎద్దుల బండి యజమాని ఆకస్మాత్తుగా ఎద్దుల బండిని కుడివైపు తిప్పడంతో, ఇదే రోడ్డు మార్గాన ప్రయాణిస్తున్న మక్తల్ మండల వాసులు వడ్డేపల్లి మండలం తనగల గ్రామంలో సమీప బంధువుల అంత్యక్రియలు ముగించుకొని మక్తల్‌కు బయలుదేరిన సమయంలో మంగంపేట నుంచి సద్దలోనిపల్లి వెళుతున్న రైతు తన ఎద్దుల బండిని కుడి వైపు తిప్పడంతో వెనుక నుంచి వస్తున్న ఆటో అకస్మాత్తుగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో భక్తులకు చెందిన ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి.ఆటో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఇదే రోడ్డు మార్గాన ప్రయాణిస్తున్న వాహనదారులు పాల్వాయి ప్రసాద్ అంబులెన్స్ కు సమాచారం అందించి క్షతగాత్రులను గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ టు జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ

- జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా నీలిపల్లి ప్రవీణ్
- అభినందించిన యువ నాయకులు బండ్లసాయి సాకేత్ రెడ్డి
- ఉన్నత ఉద్యోగాలు వదిలి రాజకీయాల్లోకి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్ష కమిటీ ఆన్లైన్ ఎన్నికలు నిర్వహించిన ఎన్నికలలో మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామానికి చెందిన అడ్డాకుల ప్రవీణ్ కుమార్ జనరల్ కేటగిరిలో జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి రాజకీయాలలో ఉండి గద్వాల ఎమ్మెల్యే సహకారంతో ముందుకు దూసుకెళ్తున్న యువ నాయకుడు ఈ సందర్భంగా ఎ ప్రవీణ్ కుమార్‌ను యువ నాయకుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి , మల్దకల్ మండల ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బండ్ల సాయి సాకేత్ రెడ్డి తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపునకు సహకరించిన జోగులాంబ గద్వాల జిల్లా యూత్ ఓటర్ల దేవుళ్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వైద్య సేవల మెరుగుదలతో పాటు విద్యార్థుల విద్యా స్థాయిని పెంపొందించేందుకు వైద్యులు, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, ఆసుపత్రి సిబ్బంది సమిష్టిగా పని చేయాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. బుధవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య సేవల మెరుగుదల, జిల్లా వైద్య కళాశాల అభివృద్ధిపై వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు తమ విధులు సక్రమంగా నిర్వహించి, హాజరును పక్కాగా పాటించాలని సూచించారు. ప్రతి శాఖలో ఉన్న సౌక ర్యాలు, పరికరాలు, సిబ్బంది వివరాలను హెడ్స్ ఆఫ్ డిపార్ట్ మెంట్స్ నుంచి తెలుసుకొని, వాటి నిర్వహణపై పూర్తి బాధ్యత తీసుకోవాలని అన్నారు. మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్ ల కొరతపై ప్రస్తావిస్తూ, త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య సేవలు, విద్యార్థుల శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వైద్య కళాశాలలో పెండింగ్లో ఉన్న నిర్మాణపు పనులను పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికా రులకు ఆదేశించారు. ప్రజలు ఇతర జిల్లాల్లోని ఆసు పత్రు లకు, కర్నూలు ఆసు పత్రికి రిఫర్ చేయకుండా అన్ని రకాల వైద్య సేవలను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అం దించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా రోగ్యం - కుటుంబ సంక్షేమం అను కరదీపకను కలె క్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పార్వతమ్మ, ఆసుపత్రి సూపరిడెంట్ వినోద్ కుమార్, ఇరిగేషన్ ఎ.ఈ రహీముద్దీన్,ప్రొఫెసర్లు, వైద్యులు,అధికారులు పాల్గొన్నారు.



పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పెండింగ్లో ఉన్న లెప్రసీ సర్వే డబ్బులు, 6 నెలల ఏరియాస్ తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం కనీస వేతనం రూ. 18వేలు చెల్లించి పెండింగ్లో ఉన్న లెప్రసీ 6 నెలల ఏరియాస్ తక్షణమే చెల్లించాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవో భద్రప్పకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆశాల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆ సందర్భంగా ఎన్నికల కంటే ముందు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహించిన సందర్భంగా ప్రభుత్వ స్పందించి ఎన్నికలు అయిన తర్వాత సమస్యలు పరిష్కారం ఇస్తామని వ్రాతపూర్వకంగా ఇచ్చిందని అదే సందర్భంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం ఆషాలని విస్మరించిందని మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీస వేతనం 18 వేల రూపాయలు అలాగే పెండింగ్లోని ఏరియర్స్ తదితర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని కానీ ఇప్పటివరకు పరిష్కరించకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం ఉద్యోగ భద్రత ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు మరియు పెండింగ్లో ఉన్నటువంటి డబ్బులు ఇవ్వాలని అలాగే ట్రైనింగ్ అయిన ఆశలను ఏఎన్ఎం, జీఎన్ఎమ్ గా ప్రమోట్ చేయాలని ప్రసతి సెలవులు క్యాజువల్ లీవులు ఇవ్వాలని అలాగే గ్రాడ్యుటి మరియు రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలు కల్పించాలని ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత మండల అధ్యక్ష కార్యదర్శులు మాధవి, సరస్వతి, బాలమణి, జయశ్రీ,జయమ్మ,కాంతమ్మ విజయమ్మ,భారతి,భాగ్యమ్మ, చెన్నమ్మలత, అనసూయ, కురవపల్లి పద్మ, మమత మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వి ఘటన తదితరులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాల, కాలేజీలపై ప్రభుత్వం చిన్నచూపు

- గురుకుల బాట ఇన్‌చార్జీ కురువ పల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గురుకుల పాఠశాలలు కళాశాలలో వసతులు కల్పించడంలో ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని గురుకుల బాట ఇన్చార్జి కురువ పల్లయ్య అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో మూడవ రోజు గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా ఆలంపూర్ నియోజకవర్గం ఉండవల్లి మండలం మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల స్కూల్, కళాశాల, ఎస్సీ హాస్టల్, అలంపూర్ చౌరస్తా లోని శాంతినగర్ మహాత్మ జ్యోతి రావు పూలే బాలుర గురుకుల స్కూల్, కాలేజ్, పుల్లూరు మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల గురుకుల స్కూల్, కాలేజ్, .కలుగొట్ల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లా గురుకుల బాట ఇన్‌చార్జి కుర్వ పల్లయ్య, టీఆర్ఎస్వీ పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గడ్డం భరత్ బాబు మాట్లాడుతూ ఉండవెల్లి మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల గురుకుల స్కూల్ విద్యార్థులకు తరగతి గదిలో బోర్డ్స్ సరిగా లేవని,కలర్ పోవడంతో అక్షరా లు కనపడడం లేదని, చలికాలంలో గీజర్ లు లేక చల్లనీ నీళ్లతోనే స్నానాలను చేస్తున్నామని విద్యా ర్థులు వాపో యారు. ఉండవెల్లి ఎస్సి హాస్టల్ లో అపరి శుభ్ర వాతావరణం ఉన్నదని, మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. అలంపూర్ చౌరస్తా లోని శాంతి నగర్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల స్కూల్ , కాలేజ్ విద్యార్థులకు ప్రభుత్వం ఇంకా షూస్, దుప్పట్లను పంపిణి చేయలేదని విద్యార్థులు వాపోయారు. పుల్లూరు మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల గురుకుల స్కూల్ ,కాలేజ్ విద్యార్థు లకు ప్రభుత్వం ఇంతవరకు షూస్ ,స్వెటర్స్‌ను కూడా ఇవ్వ లేదనీ, కలుగొట్ల కేజీబీవీ పాఠశాలకు ప్రహరీ లేక పోవడంతో బయ టి నుంచి పాములు వస్తు న్నాయని ,ప్రభుత్వం ప్రహరీ గోడ నిర్మించాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ అయిజ మండల అధ్యక్షులు మత్తలి, మాజీ అధ్యక్షులు వీరేష్,రాజు పాల్గొన్నారు.



90 రోజుల ప్రణాళిక అమలు చేయాలి : డీఐఈఓ

నవతెలంగాణ - మల్దకల్

90 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని డీ ఐ ఈ ఓ హృదయరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం. హృదయ రాజు సందర్శించి కళాశాలలోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు.. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి 90 రోజుల ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని , దాని అమలు కోసం పలు సూచనలు, సలహాలు, ఆదేశాలు జారీ చేశారు. అమలులో భాగంగా ముందుగా తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థులు ఇంటి దగ్గర చదువుకునే విధంగా పర్యవేక్షించేటట్లు సూచనలు చేయాలన్నారు. వెరగబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అనుగుణంగా ప్రశ్నావళిని రూపొందించుకోవాలని సూచించారు. ఆ తర్వాత ప్రత్యేక స్టడీ అవర్లు నిర్వహించాలని సూచించారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్త వహించాలని, వాటికి సంబంధించిన పోస్టర్లను విద్యార్థులు, అధ్యాపకులతో కలసి విడుదల చేశారు.పరీక్షల సమయంలో మానసికంగా, ప్రశాంతంగా పరీక్షలను రాయడానికి విద్యార్థులకు కళాశాల స్థాయిలో కౌన్సెలర్లను ఏర్పాటుతో పాటు సైకాలజిస్టులు, మానసిక వైద్య నిపుణులచే ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తు న్నామన్నారు. ఇందుకు టెలీ మానస్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని విద్యా ర్థులకు సూచించారు. విద్యార్థులు కూడా ఈ 90 రోజు లు కళాశాలకు రెగ్యులర్గా వచ్చి క్రమశిక్షణతో నిరంతరం అధ్యాపకులు చెప్పే విషయాలు చక్కగా అర్థం చేసుకొని అధ్యాపకులు నిర్వహించే పరీక్షలు అన్నింటినీ రాస్తూ, ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నరసింహులు, అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్ , భాగ్యలక్ష్మి , గోవర్ధన్ శెట్టి , దేవసేనారెడ్డి , తిమోతి , శ్రీనాథ్ , రవి ప్రకాష్ శెట్టి , జయరాం , కమలహాసన్ , ఇష్తికర్ అహ్మద్, అధ్యాపకేతర సిబ్బంది హనుమంతు, శ్రీనివాసులు, సుధాకర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు



వరికి గిట్టుబాటు ధర కల్పించాలి : బీఎస్పీ

నవతెలంగాణ - ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ జిల్లాలో ఇటిక్యాల మండలంలో మొగలిరావుల చెరువు గ్రామంలో వరి ధాన్యంలో తేమ ఎక్కువగా ఉందని వ్యవసాయ రైతులను తిరస్కరించడం సరైనది కాదని , వరికి గిట్టుబాటు ధర కల్పించాలి బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. బుధవారం ఆ గ్రామానికి చెందిన వరి వ్యవసాయ రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 15 రోజులకు పైగా ఎండలో ఉంచుతున్నామని రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారని అన్నారు. ఫెంగల్ తుఫాన్‌తో వరి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. ధా న్యం ఆరుబయటే ఉండటం వల్ల వర్షం కురిసి తడిసిపోయే ప్రమాదం ఉందని అన్నారు. వ్యవసాయ రైతులు నిర్ణయించిన ధర మేరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెబుతున్నా అవేమీ అమలుకావడంలేదన్నారు. వరి ధాన్యం తడవకుండా రైతులకు కనీసం టార్పలిన్‌లను ప్రభుత్వం సరఫరా చేయలేదని అన్నారు. ప్రజాపాలనలో రైతన్నలకు కన్నీళ్లే మిగిలాయన్నారు. ధాన్యం కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. వరి రైతులు నష్టపోకుండ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు రవి , మోజెస్ తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిని సందర్శించిన న్యాయమూర్తి

నవ తెలంగాణ -అలంపూర్



అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రిని బుధవారం వికలాంగుల, మానవహక్కులదినోత్సవ సందర్భంగా అలంపూర్ జ్యూడి షియల్ మేజిస్ట్రేట్, తాలూకా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మిథున్ తేజ సంద ర్శించారు. న్యాయమూర్తి ఆస్పత్రిలోని పేషంట్లకు పండ్లు పంఎణీ చే శారు.ఆస్పత్రిలోని రోగులను, ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను వైద్యసేవలు ఏవి ధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించి మహిళా వైద్యులు అందుబాటులో లేరని, ఉండే విధంగా చూడాలని సూపరిం టెండె ంట్‌కు సూచించారు. న్యాయమూర్తి వెంట అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్, న్యాయవాదులు నారాయణ్ రెడ్డి, వెంకటేష్, వెంకట్రాముడు, గజేంద్రర గౌడ్, లోకదలథ్ సిబ్బంది సాయితేజ ఉన్నారు.

రూ.3.20 లక్షల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ పరిధిలోని తహీర బేగంకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3.20 లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు పాల్గొన్నారు.

ఫారెస్ట్ రేంజ్ నూతన భవనం ప్రారంభం..

గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఫారెస్ట్ రేంజ్ నూతన భవనాన్ని బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు.ఫారెస్ట్ ఆఫీసర్ ఆవరణంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప,ఉమ్మడి జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జి వేణుగోపాల, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ - గట్టు



మండల పరిధిలోని మల్లంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు గురువారం ఉదయం 5 గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యా హ్నం అన్నదానం, రాత్రి 10 గంటలకు తదితర కార్యక్రమాలకు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ మాణిక్యమ్మ తిమ్మప్ప తెలిపారు.

ఆర్గనైజర్ల దోపిడీలను అరికట్టాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో సీడ్ పత్తి రైతులపై ఆర్గనైజర్ల మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటి సమస్యలను పరిష్కరించి ఆర్గనైజర్ల మోసాలను అరికట్టి, రైతులకు త్రైపాక్షిక ఒప్పందం చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ బుధవారం కలెక్టర్ బీఎం. సంతోష్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో 40 వేల మందికి పైగా సీడ్ పత్తి రైతులు విత్తనపత్తిని సాగు చేస్తున్నారని, ఆయా కంపెనీలు ఫౌండేషన్ సీడును నేరుగా రైతులకు ఇవ్వకుండా ఆర్గనైజర్ల ద్వారా అందజేసి రైతులను నిండా ముంచి వేస్తున్నారని, కంపెనీ, రైతులకు మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు రైతులను అనేక దోపిడీలతో మోసానికి గురి చేస్తున్నారని తెలిపారు. రైతులకు వడ్డీల రూపంలో, తూకం, రేట్లలో దోపిడీ చేయడమే కాక డిసెంబర్ నెలలో పండించిన విత్తన దూదిని రైతులు వారి ఆర్గనైజర్ల ద్వారా కంపెనీలకు అందించగా మూడు నెలలలోపు జీఓటీ ఫలితాలు తెలిపి పేమెంట్ ఇచ్చినా ఆర్గనైజర్లు మాత్రం ఆరు నెలల వరకు పేమెంట్ ఇవ్వకుండగా దోపిడీ చేస్తున్నారని, రైతు పండించిన విత్తనాలను ఫెయిల్ కాకున్నా ఫెయిల్ అయినట్లు మోసం చేస్తూ వస్తున్నారని అన్నారు. రైతు పండించిన విత్తనాలకు జన్నింగ్ చార్జీలు కంపెనీలు చెల్లిస్తున్నా, సీడ్ ఆర్గనైజర్లు మాత్రం పెద్ద ఎత్తున విత్తనపత్తికి జిన్నింగ్ చార్జీలను వసూలు చేయడమే కాక రైతుల నుంచి ఇన్సూరెన్స్ వసూలు చేస్తున్నారని తెలిపారు. గతంలో జీఓటీ ఫలితాలకై శాంపిల్‌ను ఆయా కంపెనీలు తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించేవారని, ఫలితాలు వచ్చేవరకు గోడౌన్ లో నిలువ చేసేవారని, గతం మాదిరిగానే శాంపుల్ తీయాలని డిమాండ్ చేశారు. కంపెనీలు మధ్యవర్తుల మధ్య త్రైపాక్షిక ఒప్పందం ఏర్పాటు చేసి, ఏప్రిల్ నెలలోపు రైతులకు పేమెంట్ చేయాలని, రైతుల ఎదుటనే దూదిని తూకం వేసి దూది రేటును పట్టికలో ప్రదర్శించాలని, విత్తన ప్యాకెట్ పై రేటును పెంచాలని వెంటనే ఈ డిమాండ్లపై ఆర్గనైజర్లు కంపెనీ ప్రతినిధులు రైతులతో త్వరలోనే సమావేశపర్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు వెంకట్రాములు, భూపతి, లక్ష్మన్న,గోపాల్,ఆశన్న,పెద్ద దొడ్డేన్న, చిన్న రాముడు, ప్రేమ్ రాజ్, కృష్ణ సర్వేశ్ రమేష్, అమరేష్, తదితరులు పాల్గొన్నారు.